విశాలాంధ్ర
విజయనగరం
పేజి నెం. 8
శనివారం 26, అక్టోబర్ 2024

తాగునీటి పంపిణీ పై బాధ్యతయుతంగా పనిచేయాలి

నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : తాగునీటి పంపిణీ పట్ల బాధ్యతయుతంగా పనిచేయాలని, నీరు కలుషితం కాకుండా జాగ్రత్త వహించాలని ఎమినిటీస్ కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగునీరు వృధా కాకుండా చూడాలన్నారు. అలాగే పైప్లైన్ లీకేజీలు ఉన్నట్లయితే వాటిని యుద్ధ ప్రాతిపదికన సరి చేయాలని చెప్పారు. అనుక్షణం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తాగునీటి పంపిణీ పట్ల ఇబ్బందులను ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలన్నారు. నీటి పంపిణీ ఉదయం 9 లోపే జరగాలని చెప్పారు. మధుపాడ నుండి వచ్చే నీటి పంపిణీ పట్ల జాగ్రత్త వహించాలన్నారు. నవంబర్ నెలాఖరు కల్లా గుంతలు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ టి.రాయల్ బాబు, డి ఈ లు శ్రీనివాసరావు, మణికుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

రైతు సేవాకేంద్రం ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : ఏడీఏ చంద్రశేఖర్

విశాలాంధ్ర-బొబ్బిలి : బొబ్బిలి వ్యవసాయ సబ్ డివిజన్లో గల నాలుగు మండలాల రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం వ్యవసాయ పంటలైనటువంటి వరి ఉన్న ప్రధానమైన ఇబ్బందులు అనగా తెగుళ్లు అదేవిధంగా దోమ వంటి వాటిపై అవగాహన పెంచుకొని రైతులకు సకాలంలో సూచనలు సలహాలు ఇవ్వాలని అదేవిధంగా రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ రాబోయే రబి పంట కాలములో వేసే అపరాల పంటలలో అధిక దిగుబడులు పెంచుటకు కావలసిన చర్యలపై వీరికి శిక్షణ ఇస్తూ వాటిని రైతు స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. 2024 రవి పంటకాలం నుంచి కొత్తగా ప్రవేశపెట్టబోయే పంటల బీమా పథకం గురించి రైతులు అవగాహన పెంచాలని సూచించారు. అదేవిధంగా రైతులు ఒకే పంటపై కాకుండా సమగ్ర వ్యవసాయ విధానము అనగా వ్యవసాయ పంటలతో పాటుగా పసుపంచగా పశువులు అదేవిధంగా కోళ్ల పెంపకము గట్లపై కూరగాయల పెంపకం వంటివి కూడా చేపట్టిగలిగితే రైతుకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా సంవత్సర కాలం మొత్తం కూడా ఆదాయం వచ్చేటట్టు ఉంటుందని తెలియజేస్తూ వీటిని రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రము ఎడిఏ చంద్రశేఖర్ బాబు అదే విధంగా డాట్ సెంటర్ నుంచి శాస్త్రవేత్త తేజన్ రావు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ వర్సెస్ ఇద్దరు మంత్రులు

ప్రభుత్వ పథకాల తీరుపై ప్రశ్నించిన సభ్యులు
ఇద్దరు మంత్రులకు, చైర్మన్‌కు మధ్య వాగ్వాదం
హాట్‌హాట్‌గా సాగిన జెడ్పీ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-విజయనగరం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపైనా, అధికారులు తీసుకుంటున్న పలు చర్యలపైనా జెడ్పీ సమావేశంలో సభ్యులు ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. శుక్రవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను) అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లాకు చెందిన మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణిలు హాజరయ్యారు. ఈసమావేశంలో శాఖల వారీగా అధికారులు మాట్లాడుతున్న సమయంలో ప్రభుత్వ పథకాలతీరు, ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల పనులపై సభ్యులు ప్రశ్నించారు. ముందుగా వ్యవసాయశాఖపై సమీక్ష చేయగా తెర్లాం, బాడంగి మండలాలలో నీటి ఎద్దడి కారణంగా పంటలకు ఇబ్బందిగా మారిందని సభ్యులు విన్నవించారు. అనంతరం గృహనిర్మాణశాఖపై సమీక్ష చేస్తుండగా ఉచిత ఇసుకపై మంత్రులకు, సభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది. జెడ్పీ చైర్మన్ సభ్యులకు మద్దతుగా మాట్లాడడంతో చర్చ హాట్‌హాట్‌గా మారింది. ఈసందర్భంగా ఇసుకను అవసరమైన వారు నచ్చిన ప్రాంతంలో ఎడ్లబండి లేదా ట్రాక్టర్ ద్వారా తరలించుకోవచ్చని, ఎవరూ అడ్డకోరని మంత్రి గుమ్మడి సంధ్యారాణి వివరించారు. అలాగే జిల్లాలో గతంలో మంజూరై నిర్మాణాలు చేయని 12వేల ఇళ్ళను రద్దు చేస్తున్నట్లు మంత్రి శ్రీనివాస్ ప్రకటించారు. మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. గరుగుబిల్లిలో ఒక స్థలంలో ఇద్దరుకు చొప్పున పట్టాలను మంజూరు చేసారని స్థానిక జెడ్‌పిటిసి తెలిపారు.

విఓఎల నియామకం నిభందనల మేరకే..

జిల్లాలో విఓఎలను అధికార పార్టీ నేతల వత్తిడి మేరకు మార్చేస్తున్నారని, ఇది అన్యాయమని చైర్మన్ చిన్నశ్రీనుతో పాటు, సభ్యులు ప్రశ్నించగా విఓఎల నియామకం అధికారులకు సంభందం లేనిదని, 30 గ్రూపుల మహిళలు ఎన్నుకునే వారే విఓఎలుగా ఉంటారని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల జిల్లాలోని పలు మండలాలలో 75మందిని వోఏలను ఎటువంటి నిభందనలు పాటించకుండా మార్చడం జరిగిందని సభ్యులు చెప్పగా ఆయా సంఘాల సభ్యులచే తమకు ఫిర్యాదు చేయించాలని సూచించారు.

పంచాయతీ తీర్మాణం కావాల్సిందే..

ప్రస్తుతం గ్రామాలలో పల్లె పండగ పేరుతో శంఖుస్థాపనలు చేస్తున్న పనులకు తప్పనిసరిగా పంచాయతీ, మండల, జెడ్పీ తీర్మాణాలు అవసరమని జిల్లా కలెక్టర్ బిఆర్.అంబేద్కర్ సమావేశంలో వెల్లడించారు. పనులను పంచాయతీలకు సంభందం లేకుండా ఏవిదంగా చేస్తారని సభ్యులు తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. దీనిపై అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరుగుతుందని చైర్మన్ మంత్రులకు హెచ్చరించారు. నిభందనల ప్రకారం పనులు జరుగుతాయని మంత్రులతోపాటు, కలెక్టర్ సభలో ప్రకటించారు. ఆరోగ్యశాఖకు సంభందించి పలు విషయాలను కలెక్టర్ సభలో వివరించారు. గుర్ల డయేరియా వ్యాప్తి, తీసుకుంటున్న చర్యలను తెలిపారు. తమకు డయేరియాతో ఒక్కరుమాత్రమే మరణించినట్లుగా మెడికల్‌గా నిర్ధారణ జరిగిందన్నారు. మిగిలిన వారు మరణాలపైనా ప్రత్యేకంగా వేసిన కమిటీ నిర్దారణ చేస్తుందని, అనంతరం ప్రభుత్వానికి సహాయం కోసం నివేదిస్తామన్నారు. ఈసమావేశంలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు అధితి గజపతిరాజు, బోనెల విజయచంద్ర,ఎమ్మెల్సీ సురేష్‌బాబు, పార్వతీపురం మణ్యం జాయింట్ కలెక్టర్ శోబిత, జెడ్పీ సిఇవో బివి. సత్యనారాయణ పాల్గొన్నారు.

పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కిమిడి

విశాలాంధ్ర-మెరకముడిదాం: పశుగణన కార్యక్రమం మెరకముడిదాం మండలంలో జనాభా లెక్కల మాదిరిగానే పశువుల సంఖ్యను కూడా లెక్కించటానికి భారత ప్రభుత్వం అఖిల భారత పశు గణన కార్యక్రమం శుక్రవారం నుంచి తేది వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు చేపట్టబోతున్నారని ఈ కార్యక్రమాన్ని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ప్రారంభించారు. ఈ పశు గణన ద్వారా రాబోయే రోజుల్లో పశుసంవర్ధక శాఖ ద్వారా అమలయ్యే పథకాల రూపకల్పనకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. విషయ సేకరణదారులు ప్రతి ఇంటికి వచ్చి తిరిగి పశు గణన చేపడతారని మరియు మీ ఇంటికి వచ్చిన విషయ సేకరణదారులకు సహకరించి మీ పశువుల యొక్క సమగ్ర సమాచారాన్ని తెలియపరుస్తారని డాక్టర్ ఆర్ శారద, అసిస్టెంట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ, ప్రాంతీయ పశు వైద్యశాల, చీపురుపల్లి వారు మరియు డాక్టర్ రమణాచలం,అసిస్టెంట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ, ప్రాంతీయ పశు వైద్యశాల,గుర్ల వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లాపురం బొండపల్లి గుర్ల మెరకముడిదాం డాక్టర్లు మరియు చీపురుపల్లి నియోజకవర్గం విషయ సేకరణదారులు పాల్గొన్నారు.

విశాఖ జిల్లా జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కోళ్ళ..

విశాలాంధ్ర-వేపాడ : విశాఖ జిల్లా ఇన్చార్జి రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి. మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఇంచార్జ్ గా నియమితులైన తరువాత మొదటి సారిగా విశాఖ జిల్లాకి విచ్చేసిన సందర్భంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అందించి సాదర స్వాగతం పలికారు. అనంతరం సర్క్యూట్ ఆఫీస్ లో సోషల్ వెల్ఫేర్,సచివాలయ సెక్రటరీస్ అధికారులతో నిర్వహించిన రివ్యూ మీటింగులో పాల్గొన్నారు. పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఎమ్మెల్సీ దువ్వాడ రామారావు, జిల్లా అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలను ఎదుర్కోవడం ఎలా అంశంపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలను ఏ విధంగా ఎదుర్కొనాలో విద్యార్థిని విద్యార్థులు పాత్ర అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించడమైంది. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు స్థానిక బుదరాయవలస ఎస్ఐ జె.లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడమైంది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు కోట్ల ఎల్లంనాయుడు మాట్లాడుతూ సోషల్ మీడియాను, సైబర్ నేరాలను యువత ఏ విధంగా ఎదుర్కోవాలో విద్యార్థినీ విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జె.లోకేష్ కుమార్ మాట్లాడుతూ ఈ వ్యాసరచనలో పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన వ్యక్తులు జిల్లాస్థాయిలో పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖాధికారి ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో చింతలపేట ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి2 శ్రీనివాసరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్రీడల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తున్న విద్యార్థులని ఆయన అభినందించారు. 10వ తరగతి విద్యార్థుల సామర్థాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. 4వ తరగతికీ చెందిన డ్రాపౌట్ విద్యార్థి కె.గ్రీష్మంత్ ఇంటిని సందర్శించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థిని మోటివేట్ చేసి హెచ్ఎం గౌరీదేవి, సహకారంతో ఆ విద్యార్థి తక్షణమే పాఠశాలకు వచ్చే విధంగా కృషిచేయటం జరిగిందన్నారు. జిల్లా పరిషత్తు ఉన్నంత పాఠశాల పాలవలస చెందినా విద్యార్థులు ఎస్.జి.ఎఫ్ అథ్లెటిక్ పోటీలలో 10 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు.నవంబర్‌లో జరగ బోయె స్టేట్ మీట్‌లో పాల్గొంటారని పిడి ఎం.రామకృష్ణ,హెచ్.ఎం కె.సుంధరమ్మ ఉపాధ్యాయ సిబ్బంధి అభినందనలు తెలియజేసారు.

చోరీకి పాల్పడ్డ ఇద్దరు అరెస్ట్



విశాలాంధ్ర-గరివిడి: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో చెరుకూరు వెంకటరమణమూర్తి గరివిడి-గర్భాం రోడ్డులో శివ్వారులో రమణమూర్తి రాజు ఇంటిలో అద్దెకు ఉన్నట్లు పిర్యాది తన భార్యతో కలిసి కుమార్తె ఇంటికి విజయనగరం ఈ నెల 15 ఉదయం 07గంటలకు బయలుదేరి వెళ్లారు. 21న సాయంత్రం 04 గంటలకు పని మనిషి ఇంటి చుట్టు శుభ్రం చెయ్యడానికి వెళ్లేసరికి ఫిర్యాది ఇంటి ప్రధాన ద్వారం గిల్స్. చెక్కు తలుపులు తాళాలు పగలగొట్టి ఉండగా వెంటనే పనిమనిషి పిర్యాది కి ఫోన్ చేసి చెప్పగా . ఫిర్యాదు వాళ్లు వచ్చి చూడగా బెడ్ రూమ్ లో బీరువాలో ఉన్న బంగారం వెండి వస్తువులు. డబ్బులు దొంగిలించినట్లు ఇచ్చిన ఫిర్యాదు పై గరివిడి ఎస్సై లోకేశ్వరరావు. కేసు నమోదు చేసి వెంటనే ఎస్సై లోకేశ్వరరావు తన సిబ్బందితో కలిసి దర్యాప్తు చేయగా విజయనగరం ఫూల్ బాగ్ ఎన్టీఆర్ జంక్షన్ వద్ద ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నట్లు అందులో ఒకరు సోమశేఖర్(24), దశమంతుల జగదీష్ ప్రజక్సన్(24) వీరిద్దరూ విజయనగరం ఫుల్ బాగ్ కాలనీ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. అందులో ఒక జువనల్ వ్యక్తి కూడా దొంగతనం చేసారని ఎస్ఐ తెలిపారు.

హోం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సుధారాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి. రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలను ఆమెతో చర్చించారు. అనంతరం టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచు అందించారు. విజయనగరం జిల్లా పరిధిలో ఉన్న తాటిపూడి పుణ్యగిరి వంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అభివృద్ధి పరంగా ఎస్.కోట నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచాలని ఆవిడ కోరారు.

సిబిఎం స్కూల్ స్థలం భూ బదలాయింపు రిజిస్ట్రేషన్ ను తక్షణమే రద్దు చేయాలి

కమ్యూనిస్టు పార్టీలు. విద్యార్థి యువజన, ప్రజా సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : సిబిఎం స్కూల్ ను దొంగ డాక్యుమెంట్లు సృష్టించి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన స్కూల్ కరస్పాండెంట్ రత్నకుమార్ ను, తప్పుడు మార్గంలో హైకోర్టులో కేసు పెండింగ్లో ఉండగా భూములు కొనుగోలు చేసిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నేత తూముల భాస్కరరావు లను అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని. సిబిఎం స్కూల్ భూ బదలాయింపు రిజిస్ట్రేషన్ ను తక్షణమే రద్దు చేసి. స్కూలుకు పూర్వవైభవం తేవాలని కోరుతూ పట్టణంలో ఉన్న కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా సిపిఐ.సిపిఎం కమ్యూనిస్ట్ పార్టీలు మరియు రైతు సంక్షేమ సంఘం. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ .అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ మరియు ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ. సిబిఎం స్కూల్ పరిరక్షణ కోసం కొన్ని నెలలుగా చేస్తున్న పోరాటానికి మద్దతిస్తూ సిబిఎం స్కూల్ తప్పుడు రిజిస్ట్రేషన్ పై దర్యాప్తుకు ఆదేశించిన ఎమ్మెల్యే బేబీ నాయన కి ధన్యవాదాలు తెలిపారు స్కూల్లో చదువుతున్న కొంతమంది పిల్లలను భయపెట్టి టీసీలిచ్చి పంపించేశారు వారిని తిరిగి స్కూల్లో జాయినింగ్ చేసుకునే విధంగా డిప్యూటీ డీఈఓ సంబంధిత శాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ విదేశాల్లో బొబ్బిలి ప్రాంతానికి ఒక విశిష్టత మైన చరిత్ర ఉందని. అటువంటి ఘనమైన చరిత్ర కలిగిన మన బొబ్బిలిలో భూ కబ్జాదారులు ఎక్కువయ్యారని. ఈ కబ్జాదారులను కూకటివేళ్లతో తొలగించే బాధ్యత మేధావి వర్గం ప్రజాతంత్ర వాదులు మరియు ప్రజానీకం పైన ఉందని అన్నారు. సిబిఎం స్కూల్ పరిరక్షణ కోసం ఇంతవరకు జరిగే పోరాటాల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొని మా ఉద్యమానికి మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. సిబిఎం స్కూల్ కరస్పాండెంట్ రత్నకుమార్ ను సస్పెండ్ చేయడం శుభపరిణామం అని. అయినా ఇటువంటి దొంగలను అరెస్ట్‌చేసి జైల్లో పెడితే గాని భవిష్యత్తులో ఇలాంటి తప్పుడు పనులు చేయడానికి కబ్జాదారులు భయపడతారని అన్నారు. ఇప్పటికైనారాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఏదైతే సిబిఎం స్కూల్ భూ బదలాయింపు రిజిస్ట్రేషన్ ను వెంటనే రద్దుచేసి పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యను అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు. సిపిఎం బొబ్బిలి మండల కార్యదర్శి ఎస్ గోపాలం. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న. ఏఐఎస్ఎఫ్ బొబ్బిలి డివిజన్ అధ్యక్షులు వి శ్రావణ్. పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

29న క్రీడాకారుల ఎంపిక

జిల్లా క్రీడా అధికారి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : జిల్లాలో సివిల్ సర్వీస్ ఉద్యోగుల పురుషులు, మహిళ లు క్రీడాకారుల ఎంపికలు జరుగుతాయని జిల్లా క్రీడా అధికారి ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా అధికార సంస్థ, కలెక్టర్ అండ్ చైర్మన్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాలతో విజయనగరం జిల్లాలో ప్రభుత్వ సివిల్ సర్వీస్ ఉద్యోగుల పురుషులు మరియు మహిళలు క్రీడాకారులు అథ్లెటిక్, బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, చెస్, క్రికెట్ ,ఫుట్బాల్, కోకో, కబడ్డీ, టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ ,టేబుల్ టెన్నిస్, వాలీబాల్, సైక్లింగ్ ,స్విమ్మింగ్ క్యారమ్స్, బెస్ట్ ఫిజిక్స్, పవర్ లిఫ్టింగ్, క్రీడల్లో ఎంపికలు 29-10-2024 తేదీన ఉదయం 9 గంటల నుండి రాజీవ్ స్టేడియంలో ఎంపికలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ క్రీడలకు వచ్చిన వారు తమ యొక్క డిపార్మెంట్ గుర్తింపు కార్డుతో హాజరు అవ్వాలని ఆయన కొనియాడారు. ఈ క్రీడల్లో ఎంపికైన వారు నవంబర్ 6 నుండి నుండి అదే నెల 9వరకు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడునని అలాగే రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారిని జాతీయ స్థాయికి పంపబడునని ఆయన అన్నారు.

29న రతన్ టాటా జ్ఞాపకార్థం రక్తదానం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : మానవతామూర్తి, భరతమాత ముద్దుబిడ్డ కీ.శే. రతన్ టాటా జ్ఞాపకార్థం గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఈనెల 29న స్థానిక ఎస్విఎన్ లేక్ పేలస్ లో రక్తదాన శిబిరం నిర్వహించనుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్. ఎం.వి.ఎన్ వెంకటరావు తెలిపారు. శుక్రవారం ఎస్విఎన్ లేక్ పేలస్ లో నిర్వాహకులతో కలిసి కార్యక్రమానికి సంభందించిన పోస్టర్లు విడుదల చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రతన్ టాటా గొప్ప మానవతావాది అని ఆయన జ్ఞాపకార్థం నిర్వహించే ఈ మహోన్నత కార్యక్రమంలో అంతా కావాలని కోరారు. గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఉపాధ్యక్షులు కె.దయానంద్, గమ్యం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు వేమలి చైతన్య బాబు, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కౌన్సిలర్ అప్పలనాయుడు, ఎస్విఎన్ లేక్ పేలస్ ప్రతినిధి మురళి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచండి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇటీవల జిల్లాలో సైబర్ క్రైమ్ సీఐగా బాధ్యత తీసుకున్న యల్ అప్పల నాయుడు శుక్రవారం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగాయని వాటిని నిరోధించేందుకు ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇటీవల కాలంలో ఫోన్ కాల్స్ ద్వారా అనేకమంది నేరాలకు పాల్పడుతూ ప్రజల్ని ఆర్థికంగా ఇబ్బందులు పాలు చేసేవారి సంఖ్య పెరిగిందని, అటువంటి నేరాల పట్ల సామాన్య ప్రజలలో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపట్టాలని, ఈ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కోసం ప్రచార కార్యక్రమాలను పెంచాలని మంత్రి సూచించారు. మంత్రి ఆదేశాల పట్ల సిఐ సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రజలకు అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేస్తామని అన్నారు.

డీఈవో గా బాధ్యతలు స్వీకరించిన మాణిక్యం నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా విద్యాశాఖాధికారిగా యు.మాణిక్యం నాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన విశాఖపట్నం డైట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్ గా పనిచేస్తూ, జిల్లాకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛం అందజేశారు. జిల్లాలో డీఈవో గా పనిచేసిన ఎన్. ప్రేమ్ కుమార్ విశాఖ జిల్లా విద్యా శాఖాధికారిగా బదిలీ అయ్యారు.

ఎన్ఆర్‌జిఎస్ సిమెంట్ రోడ్డు, కాలువ పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కంపోనెంట్ వర్క్స్ లో భాగంగా పట్టణంలో జగన్నాథరాజు కాలనీ వీధిలో సుమారు 10 లక్షల రూపాయల నిధులతో మంజూరైన సిమెంట్ కాలువ పనులను ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, సర్పంచ్ మంగళగిరి సుధారాణి మాజీ జడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు, జిల్లా యువజన ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ తదితరులు శుక్రవారం భూమి పూజ చేశారు. వీరితోపాట, వైస్ఎంపీపీ ప్రతినిధి పతివాడరాజారావు, సిమెంట్ కాలువ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు కోటి పదిహేను లక్షల రూపాయలు మెటీరియల్ కాంపోనెంట్ ఎన్ఆర్‌జిఎస్ నిధులు కేంద్రం చీపురుపల్లి మేజర్ పంచాయతీ కి మంజూరు చేసిందని, ఈ పనులు సర్పంచ్ ఆధ్వర్యంలో పనులు పూర్తి చేస్తాం అని అన్నారు, ఇవి కేంద్రం నేరుగా పంచాయతీ లకు కేటాయించిన నిధులు కావున, పంచాయతీ ఏకౌంట్ లో పనులు పూర్తయిన తరువాత బిల్లులు చెల్లింపులు జరుపు తామని తెలిపారు. చీపురు పల్లి మేజర్ పంచాయతీ లో గ్రామ సభ ద్వారా సుమారు 80 వరకు పనులు గుర్తించి గ్రామసభ ద్వారా పంచాయతీ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించామని అయితే సుమారు 17 పనులు కోటి పదిహేను లక్షలరూపాయలు నిధులు మంజూరు అయ్యాయి అని పనులు పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు, కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష,వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు, యువజననాయకులు బెల్లాన వంశీ, వైస్ ఎంపీపి ప్రతినిధి పతివాడరాజారావు, ఎంపీటీసీ లు కోరుకొండ దాలయ్య, గిరిడి రాముదాసు, ముళ్ళు పైడిరాజు,వైస్సార్ పార్టీ నాయకులు గవిడి సురేష్, కర్రోతుప్రసాద్, కర్లపు ఆది, బలగ రమేష్, ప్రభాత్ కుమార్, పెద్ది కృష్ణ, పాలిశెట్టి ఈశ్వరావు,బాలాజీ హెూటల్ పందు, నాగచైతన్య, వెంకీ, దన్నాన సత్యం,వార్డ్ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

చెరువును కబ్జా చేస్తున్న బిఎస్ఆర్‌బి ప్రాపర్టీస్ రియల్ ఎస్టేట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ పరిధి ఫ్లై ఓవర్ కిందన ఉన్న మిలటరీ కాలనీ పక్కన ఉన్న ప్రభుత్వ చెరువులు పట్టణంలో ఉన్న బి ఎస్ ఆర్ ప్రాపర్టీ యాజమాన్యం పట్టపగలే ప్రభుత్వ చెరువును ఎటువంటి అనుమతులు లేకుండా ఎర్ర మట్టి, కంకర ట్రాక్టర్లతో రప్పించి చదును చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బృందం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ.జిల్లాకార్యవర్గ సభ్యులు కోటఅప్పన్నమాట్లాడుతూ గతంలో ఇదే ప్రభుత్వ చెరువును కొంతమంది ఆక్రమణదారులు కబ్జా చేస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాసిల్దార్ కి సమాచారం ఇవ్వడంతో అప్పటి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వీఆర్వో లలిత తహశీల్దార్ ఆదేశాలతో. చెరువును కబ్జా చేస్తున్న విషయం పైన స్పందించి ప్రభుత్వ చేరువైన బోర్డును ఏర్పాటు చేశారు. అప్పట్లో స్పందించిన రెవెన్యూ యంత్రాంగం హెచ్చరిక బోర్డును ఏర్పాటుచేసిందన్నారు. ప్రభుత్వం రెవెన్యూ యంత్రాంగం ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డును పక్కనపెట్టి బి ఎస్ ఆర్ ప్రాపర్టీస్ యాజమాన్యం పట్టపగలే. ప్రభుత్వ చెరువును కంకర తో చెరువులో కొంత బాగం దర్జాగా కబ్జా చేశారు. ప్రభుత్వ చెరువులు స్థలాలు ఆక్రమణపై రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికే బిఎస్సార్ ప్రాపర్టీస్ యాజమాన్యం వెంచర్ వేసిన ప్రతిచోట కొంత ప్రభుత్వ భూమిని కబ్జాలు చేయడం అలవాటుగా మారిందని. ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం స్పందించి ఏదైతే కబ్జాకు గురవుతున్న. ప్రభుత్వ చెరువును పరిరక్షించాలి. ఎటువంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టి గ్రావెల్ ను ఏ చెరువులో తవ్వకాలు జరిపి ప్రస్తుతం మిలటరీ కాలనీ పక్కన ఉన్న చెరువును చదివిన చేస్తు న్నారో ఈ వ్యవహారం పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని. లేనిపక్షంలో కలెక్టరేట్లో ఫిర్యాదు చేస్తామని సందర్భంగా తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర తెర్లాం: గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల సర్వేయర్ సాయికుమార్, రీ సర్వే హెచ్‌డిటి రవికిరణ్ అన్నారు. తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఆదేశాలతో శుక్రవారం సోము ద వలస గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గ్రామంలో రీ సర్వేలో జరిగిన తప్పులను సరిచేయాలని సర్పంచ్ సిహెచ్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్, కోరారు. అనంతరం రైతులు వినతి పత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ, ఎంఎస్‌కె నాయుడు, వీఆర్వో స్వప్న, మరియు వీఆర్వో బృందం రాము, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ కేంద్రం ఏర్పాటుపై హర్షం

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: పట్టణంలోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ కేంద్రం ఏర్పాటుపై విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ లో సవరణల కోసం సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ఇవి మండలంలోని సచివాలయాల్లో ఉన్నాయి. అయితే ఎస్ కోట సచివాలయం..4 సిబ్బంది తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాలామంది విద్యార్థులకు ఆధార్ లో సవరణలు అవసరం అని గుర్తించారు. దీంతో గడిచిన రెండు రోజులుగా కళాశాలలో ఆధార్ సెంటర్ నిర్వహిస్తుండడంతో వందలాది మంది విద్యార్థులు ఇక్కడ ఏర్పాటుచేసిన ఆధార్ శిబిరం ద్వారా తమ ఆధార్ లో ఉన్న తప్పులను సరిదిద్దుకుంటున్నారు. ఇక్కడ సెంటర్ ఏర్పాటు చేయడం వలన తమకు ఇబ్బందులు తప్పయని లేదంటే కళాశాలకు రాకుండా తమ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సెంట్రల్ వద్ద పడి కాపు పడేవారుమని తెలిపారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ కళాశాలలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసిన సచివాలయం నాలుగు సిబ్బందిని మండల అధికారులను అభినందించారు. ప్రతి పాఠశాల కళాశాలలో ఈ ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని వారు అన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని వేమలి గ్రామంలో ఈనెల 22న గొర్రెలు మేపుతున్న పల్లి బంగారమ్మకు పాము కాటు వేయగా ఆమెను గజపతినగరం ఆసుపత్రికి తీసుకువెళ్లగా అనంతరం మెరుగైన చికిత్స కోసం విశాఖ తరలించారు అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు ఎస్సై కే లక్ష్మణరావు తెలిపారు ఆమె భర్త పైడిరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బదిలీపై వెళ్తున్న డిప్యూటీ సీఈవోకు ఘన సన్మానం

విశాలాంధ్ర-జామి: విజయనగరం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గా పనిచేసి విశాఖ జిల్లాకు బదిలీపై వెళ్తున్న కే.రాజ్ కుమార్ ను శుక్రవారం జడ్పీ సిబ్బంది ప్రస్తుత సీఈవో బీవీ.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు బదిలీపై వెళ్లిన జిల్లా పరిషత్ సిబ్బందిని మండల పరిషత్ అధికారులు, పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ సిబ్బంది కలిసి సంయుక్తంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆర్. వెంకటరమణ, ఎంపీడీవోల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణంరాజు రామకృష్ణులు, పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మురళి, రాంబాబులు, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడలో సత్తా చాటిన క్రీడాకారులు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : ఈ నెల 21 నుంచి 25 వరకు విజయవాడలో జరిగిన అల్ ఇండియా సీనియర్స్ ర్యాంక్ టెన్నిస్ టోర్నమెంట్ లో విజయనగరం ఆఫీసర్స్ క్లబ్ క్రీడాకారులు సత్తా చాటారు. 35 ఏళ్ళ కేటగిరిలో మహేష్ జోడి రన్నర్ గా నిలిచింది. 65 ఏళ్ళ కేటగిరిలో సన్యాసిరాజు జోడి విన్నార్స్ గా నిలిచారు. ఆల్ ఇండియా సీనియర్స్ టెన్నిస్ అసోషియన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. మహేష్, సన్యాసిరాజు జోడికి ఆఫీసర్స్ క్లబ్ క్రీడాకారులు డీఎస్పీ వెంకటఅప్పారావు , రాంబాబు, మల్లికార్జున్, శంకర్, కోచ్ ఫెడ్రిక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ టోర్నీలో అత్యుత్తమ ప్రతిభకనబరిచి సెమీస్ కి చేరిన సౌమిత్రికి అభినందలు తెలిపారు.

ఆస్తిపన్ను, మొండిబకాయిల వసూళ్ళ డ్రైవ్

సహాయ కమిషనర్ తిరుమలరావు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: ఆస్తి పన్ను మొండిబకాయిలను రాబట్టేందుకు విజయనగరం నగర పాలక సంస్థ అధికారులు తీవ్ర కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు తన సిబ్బందితో కలిసి మొండి బకాయిదారుల దుకాణానికి వెళ్లి బకాయిలు రాబట్టేందుకు ప్రయత్నించారు. బకాయిలు చెల్లించకుంటే దుకాణానికి తాళం వేస్తామని తెలియచెప్పడంతో సదరు దుకాణదారుడు కొంత వ్యవధి కావాలని కోరడంతో వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు మాట్లాడుతూ నగరంలో ఆస్తి పన్ను మొండి బకాయిలను రాబట్టేందుకు కమిషనర్ పి.నల్లనయ్య ఆదేశాలతో చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక కార్యచరణ రూపొందించి సిబ్బందితో ఆయా బకాయిదారుల వద్దకు వెళ్లి తక్షణమే బకాయిలు చెల్లించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. మొండిబకాయలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

విద్యార్థులు సత్‌ప్రవర్తనతో మెలగాలి

వల్లంపూడి ఎస్ఐ దేవి

విశాలాంధ్ర-వేపాడ : చదువుకునే ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనతో మెలిగిన నాడే సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తారని వల్లంపూడి ఎస్సై బి.దేవి అన్నారు. మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని 8, 9 తరగతుల విద్యా ర్థులకు పోలీస్ అమరవీరులపై త్యాగాలపై పాఠశాల ఉపాధ్యాయుడు శంకర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అలాగే 8, 9, 10 విద్యార్థులందరికి నేటి సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలపై వివరించారు. అలాగే గంజాయి, సిగరెట్ లకు బానిస కాకూడదని, సెల్‌ఫోన్ లను అవసరమైన వాటికే వినియోగించుకోవాలని సూచించారు. బాగా చదువుకొని మన గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఆడపిల్లలు ఎవరిమాటలు నమ్మకుండా జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి ఇబ్బంది ఎదురయినా పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్నాథం, సన్యాసిరావు, రమేష్ నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

21వ అఖిలభారత పశు గణనను ప్రారంభించిన డిడి రాజగోపాల్

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శుక్రవారం స్థానిక పశు సంవర్ధక శాఖ ఆసుపత్రిలో 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని బొబ్బిలి పశుసంవర్ధక శాఖ డిడి కె.రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పశు గణన ప్రతి ఇంటి నుండి లెక్కించాలని, అలాగే గొర్రెలు, మేకలను కూడా లెక్కించాలని వీటిని లెక్కించేటప్పుడు అంచనానే పెంచుకొని లెక్కించాలని ఆయన తెలిపారు. మూడు నెలల్లో ఈ పశుగణన పూర్తిచేయాలని సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ సందర్భంగా వారికి కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నెమలాం మండల పశువైద్యాధికారి జే. నరేంద్రకుమార్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ వెంకట్‌నాయుడు, మాజీ ఎంపీపీ ఎన్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ జి ఆనంద్, స్థానిక ఉప సర్పంచ్ శంకర్రావు పాల్గొన్నారు.

అగ్నిపత్ కు ఎంపికైన విద్యార్థికి సత్కారం

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల శృంగవరపుకోట థర్డ్ బీఎస్సీ(ఎంపీసీఎస్) కె గణేష్ అగ్నిపత్ కు ఎంపికైనందుకు ప్రిన్సిపాల్, స్టాఫ్ సాలువ బొకేతో సత్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు మాట్లాడుతూ గణేష్ ని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా జీవితంలో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి మంచిగా స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే వాసుదేవరావు, ఐజీఏఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వి సుధీర్, ఎన్‌సిసి ఆఫీసర్ వలి ఖాన్, వై.ఆర్‌సి. కోఆర్డినేటర్ చల్లా శ్రీనివాసరావు, డాక్టర్ జి ఈరన్న ,డాక్టర్ శ్రీలక్ష్మి, కెమిస్ట్రీ భాస్కర్, లక్ష్మణ్, అప్పలరాజు, హైమావతి,రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- విజయనగరం ఫోర్ట్: అక్టోబర్ 16 నుండి 20 వరకు ఫిజీ లో జరిగిన కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్షిప్ పోటీలలో, విజయనగరం జిల్లా కొండ వెలగాడ గ్రామానికి చెందిన అక్కచెల్లెళ్ళు ప్రతిష్టాత్మక పతకాలు సాధించారు. బెల్లన భార్గవి-49 కేజీల విభాగంలో 1 రజత పతకం సాధించారు. (స్నాచ్ 69 కేజీ, క్లీన్ అండ్ జెర్క్ 86 కేజీ-మొత్తం 155 కేజీలు), ?? బెల్లన హారిక-64 కేజీల విభాగంలో (సబ్ , జూనియర్) 2 రజత పతకాలు సాధించారు. (స్నాచ్ 81 కేజీ, క్లీన్ అండ్ జెర్క్ 105 కేజీ - మొత్తం 186 కేజీలు) పతకాలు సాధించిన బెల్లన భార్గవి , బెల్లన హారిక, కోచ్ శ్రీనివాస్‌తో స్థానిక శాసనసభ్యులు అదితి విజయలక్ష్మి గజపతిరాజును కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె, పతకాలు సాధించిన క్రీడాకారులకు హృదయ పూర్వకంగా అభినందనలు తెలిపారు.

సీఎం సహాయ నిధికి జేఎన్టీయూ- జీవి సిబ్బంది రూ .1,03,998 విరాళం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం జేఎన్టీయూ గురజాడ, విజయనగరం అధ్యాపకులు సిబ్బంది తమ ఒకరోజు వేతనం రూ.1,03,998 లు విరాళంగా అందజేశారు ఈ మేరకు చెక్కును జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయసుమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కే.గంగరాజు తదితరులు కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అందించారు. జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు.

పోలీసుశాఖ అందించే సేవలపై అవగాహన కల్పించేందుకే 'ఓపెన్ హౌస్'

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు శాఖ అధ్వర్యంలో పోలీసు పరేడ్ గ్రౌండులో "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిధిగా హాజరై, 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మరియు ఇతర పోలీసు అధికారులు 'ఓపెన్‌హౌస్ 'ను సందర్శించి, విద్యార్థులతో మమేకమై, విద్యార్థులతో అప్యాయంగా మాట్లాడి, పోలీసుశాఖ వినియోగించే వివిధ ఆయుధాలు, అత్యాధునిక పరికరాలు, సాంకేతికత పట్ల అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - విధి నిర్వహణలో తీవ్రవాదులతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల సంస్మరణార్థం ఈ రోజున "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ 'ఓపెన్ హౌస్'లో పోలీసుశాఖ కేసుల చేధనలో ఉపయోగించే సాంకేతికత, కమ్యూనికేషన్, బాంబ్ టెక్షన్, డిస్పోజల్, వివిధ ఆయుధాలు, డ్రోన్స్ వినియోగం, వేలి ముద్రల సేకరణ, బాడీవార్న్ కెమెరాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, ట్రాఫిక్ పోలీసులు వినియోగించే బ్రీత్ ఎనలైజర్స్, సిగ్నల్స్, స్పీడ్ గన్ ఇతర పరికాలు,నేర పరిశోధనలోను, ,బాంబ్లను గుర్తించడంలో పోలీసు డాగ్స్ పని తీరు, బాంబ్ డిస్పోజల్ పరికరాలు గురించి విద్యార్థులకు, ప్రజలకు ఆసక్తి కలిగే రీతిలో వివరించామన్నారు. విద్యార్థుల్లో పోలీసుశాఖ పట్ల ఆసక్తి పెంచేందుకుగాను ఎన్నడూ లేని విధంగా సబ్ ఇన్స్పెక్టరు పోలీసు యూనిఫామ్స్ కటౌట్స్ ఏర్పాటు చేసి, బాలురు, బాలికలు కటౌట్స్ వద్ద నిలబడి, ఫోటోలు, తీసుకొనే విధంగా ఏర్పాటు చేసి, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. అదే విధంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని తిలకించేందుకు విచ్చేసిన సన్, ఫోర్టు సిటీ, చాణక్య, పోలీసు వెల్ఫేర్, శ్రీచైతన్య విద్యార్థులతో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మరియు ఇతర పోలీసు అధికారులతో కలిసి గ్రూపు ఫోటోలుదిగి, విద్యార్థుల్లో చైతన్యం నింపారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా పోలీసుశాఖ బిస్కెట్స్, ఫ్రూటీలను అందజేసారు. ఆయుధాలు: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుశాఖ వినియోగించే .303 తుపాకీ, 7.62 ఎంఎం సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, పిస్టల్, కార్బైన్, ఎంపి కె సబ్ మెషిన్ గన్, 22 రైఫిల్, మోర్టార్, 5.56 ఎంఎం ఇన్సాస్, 7.62 ఎంఎం ఏకే 47, ఎల్ఎంజి, గ్రెనేడ్, టియర్ గ్యాస్ గన్, మల్టీసెల్ లాంచర్ ఆయుధాల పని తీరును విద్యార్థులకు జిల్లా ఎస్పీ స్వయంగా వివరించారు. అనంతరం, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది ఆయుధాల పనితీరును వివరించారు. ట్రాఫిక్ ఇక్విప్మెంట్స్ వాహనాలను రెగ్యులేట్ చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు వినియోగించే బ్యాటన్ లైట్స్, బ్రీత్ ఎనలైజర్స్, స్పీడు గన్స్ పని తీరును, రహదారి భద్రతను సూచించే వివిధ సిగ్నల్స్ సింబల్స్ విద్యార్థులకు చూపి, సైన్బోర్డుల ఆవస్యకత, ఏమీ సూచిస్తున్నదన్న విషయాన్ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. సంకల్పం విద్యార్థులు, యువతను మాదక ద్రవ్యాలకు దూరం చేసేందుకు, మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన విద్యార్థులను వాటి నుండి బయటపడేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చేపట్టిన సంకల్పం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని విద్యార్థులకు వివరించి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే ఏవిధంగా భవిష్యత్తు నాశనమవుతుందోన్న విషయాన్ని మహిళా సంరక్షణ పోలీసులు విద్యార్థులకు వివరించారు. అదే విధంగా డ్రగ్స్ తరలించిన, వినియోగించిన, విక్రయించిన విధించే శిక్షలు, సైబరు మోసాల నియంత్రణకు చేపట్టాల్సిన జాగ్రత్తలను వివరించారు. మైనరు బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించి, ఏ తరహా బ్యాడ్ టచ్ తమను లైంగిక వేధింపులకు గురి చేసినట్లుగా భావించవచ్చును, ఆయా సందర్భంలో ఎవరికి తెలియజేయాలి, ఎలా వ్యవహరించాలన్న విషయాలను మహిళా పిఎస్ ఎస్ఐ పద్మావతి, కానిస్టేబులు త్రినాదమ్మ విద్యాదర్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే. చౌదరి, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహమూర్తి, 1వ పట్టణ సీఐ ఎస్.శ్రీనివాస్, 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఆర్ లు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, ఎఆర్ మరియు సివిల్ పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ తిరుమలరావు సమక్షంలో వేలంపాట

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : స్థానిక రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్దనున్న దుకాణానికి వేలంపాట నిర్వహించగా నలుగురు ఆసక్తిదారులు పాల్గొన్నారు. వీరిలో ఒకరు దుకాణాన్ని దక్కించుకున్నారు. విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు ఛాంబర్ లో ఆయన సమక్షంలో వేలంపాట నిర్వహించారు. వాస్తవానికి రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు ఆనుకుని 22 దుకాణాలు ఉండగా వాటిలో 19 దుకాణాలను ఇదివరకే వేలంపాటలో కొంతమంది దక్కించుకున్నారు. మిగిలిన మూడింటిలో ఎస్టీ మహిళ ఒకటి, దివ్యాంగులకు ఒకటి, నాయి బ్రాహ్మణులకు ఒకటి రిజర్వేషన్ ప్రాతిపదికన కేటాయించబడ్డాయి. అయితే వాటిలో ఈరోజు దివ్యాంగుల విభాగానికి సంబంధించి నలుగురు పోటీపడిగా ఒకరు షాప్ నెంబర్ 6 ను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు మాట్లాడుతూ పురపాలక శాఖ ఆదేశాలతో రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆనుకొని ఉన్న దుకాణాలకు ఎస్ఎఫ్ టి 39 రూపాయల 21 పైసలు అప్సెట్ ధరగా నిర్ణయించా మన్నారు. అయితే శుక్రవారం జరిగిన వేలంపాటలో షాప్ నెంబర్ 6నకు ఎస్ ఎఫ్ టి 67 రూపాయల ధరగా పాటుదారుడు ఖాయ పరుచుకున్నారని తెలిపారు. పాత కొత్త ఐడిఎస్ ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ పై అంతస్తు శనివారం వేలం పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.

దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయాలకు ఉచిత పూజా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-మెరకముడిదాం: సనాతన ధర్మాన్ని, సనాతన సంస్కృతి ని కాపాడడం కోసం దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా అనునిత్యం అనేక దైవ, ధర్మ కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. గ్రామ దేవతలకు పెద్దపీట వేస్తూ... రానున్న కార్తీకమాసం సమయంలో ప్రతి హరిజన, గిరిజన ప్రాంతాలలో ఉన్న రామాలయాలలో చిన్న చిన్న గ్రామ దేవతల దేవాలయాలలో ధూప, దీప నైవేద్యాలకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పూటుకూరి వెంకట్ రెండు తెలుగు రాష్ట్రాల ట్రస్టు పర్యవేక్షకులు రాట్నాల సూర్య ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 300 మంది వాలంటీర్స్ తో 250 పైచిలుకు గ్రామాలలో 3,000 పూజ సామాగ్రి కిట్లు పంపిణీ చేస్తున్నారు. విజయనగరం జిల్లాకు భారతీయ జనతా పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మరియు రామరాజ్యం అష్టదిక్పాలకులు, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి , దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా సభ్యులు మజ్జి రామారావు పూజా సామాగ్రి కిట్లను పంపించడం జరిగింది.మెరక ముడిదాం మండలానికి ట్రస్ట్ సభ్యులు గేదెల భాస్కర రావు పంపించడం జరిగింది, ఈ సంధర్భంగా ఈరోజు మజ్జి శ్రీను, గేదెల భాస్కరరావు ఆధ్వర్యంలో గొట్టిపల్లి గ్రామంలో గర్భం గ్రామంలో ఉన్న దేవి దేవతల కోవెలకు పూజ సామాగ్రి కిట్టులను పంపిణీ చేయడం జరిగింది. ఆలయ పూజారులు, నిర్వాహకులు, ప్రజలు, దానధర్మ ట్రస్ట్ యాజమాన్యానికి సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యంగా వెంకట్, సూర్య ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకున్నారు.

పంటల మార్పిడిపై దృష్టి సారించండి

వ్యవసాయ సహాయకుల శిక్షణలో ఎడి విజయ సూచన

విశాలాంధ్ర-జామి: పంటలమార్పిడి ద్వారా డివిజన్‌లో ఉన్న 5మండలాలలో ఆయిల్‌ఫామ్ పంటను పెంచుకునేలా వ్యవసాయసహాయకులు దృష్టి సారించాలని కొత్తవలస ఎడి ఎల్.విజయ సూచించారు. శుక్రవారం మడంల కేంద్రమైన జామిలో కొత్తవలస, వేపాడ, ఎల్‌కోట,ఎస్‌కోట, జామి మండలాలలోని రైతు సేవాకేంద్రంలోని వ్యవసాయసిబ్బందికి శిక్షణా తరగతిని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎడి మాట్లాడుతూ ఉపాధి హామీ జాబ్‌కార్డు ఉన్న ప్రతీ రైతు ఆయిల్ ఫామ్ వేసుకుంటే మొక్కమీద రూ.20వేలు, పర్యవేక్షణకు రూ.5250 ఒక ఏడాదికి ఒక హెక్టార్‌కు రాయితీకింద ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రస్తుతం ఆయిల్ ఫాం మద్దతు ధర రూ.17,000గా ఉందన్నారు. పంట వేసిన 4వేదాది నుంచి దిగుబడి వస్తుందన్నారు. బోర్లు కింద సాగుచేసే ప్రతీరైతు ఆయిల్‌ఫాం సాగుచేస్తే చాలా లాభదాయకంగా ఉంటుందన్నారు. అలాగే పంటల భీమాను ఈరబీ సీజన్‌లో మన జిల్లాలో ముఖ్యంగా మినుము, మొక్కజొన్న, పెసలు, వరి పంటలకు బీమా ప్రీమియంను బ్యాంకులద్వారా లేదా సిఎస్‌సి సెంటర్‌ల ద్వారా రైతులు చెల్లించుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఎఐఐసి జిల్లా కోఆర్డినేటర్ గోపిరాజు పాల్గొని ఇన్సూరెన్స్ విదానంపై అవగాహన కల్పించారు. ఈశిక్షణలో 5మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

డయేరియా తో మరణించిన వారికి 25 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గుర్లలో డయేరియా కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున ఎక్సగ్రేషియా చెల్లించాలని, రానున్న ఐదేళ్ల కాలంలో రక్షిత మంచినీటి సరఫరా చేసే విధంగా ప్రణాళిక అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని,పంచాయితీలకు నిధులు విడుదల చేయాలని ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. శుక్రవారం ఎన్ పి అర్ భవనంలో ప్రజారోగ్య వేదిక జిల్లా కన్వీనర్ ఎస్.లక్ష్మణరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ గుర్లలో డయేరియా మరణాలు జరగడం బాధాకరమన్నారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా లేకపోవడం వలన మరణాలు జరిగిందన్నారు.ప్రధానంగా సురక్షితమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.రెగ్యులర్ గా వాటర్ ట్యాంకర్లు శుభ్రం చేయడం,క్లీనింగ్ చేయడం జరగాలన్నారు. క్లోరినేషన్ పారిశుధ్యం పనులు ప్రతినిత్యం జరిగే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తి గత మరుగుదొడ్ల సౌకర్యం కల్పించి,వాటి వినియోగంపై అవగాహన కల్పించాలని సమావేశం ద్వారా డిమాండ్ చేశారు.78 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ఉచితంగా దొరికే మంచినీరు అందకపోవడం దారుణమన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సురక్షిత తాగునీరు, మెరుగైన పారిశుధ్యం పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమావేశంలో గుర్లతో పాటు జిల్లాలో పెరుగుతున్న డయేరియా ను నియంత్రించాలని, ఇప్పటికీ మరణించిన డయేరియా బాధితులకు ఏక్సగ్రేషియో రూ.25 లక్షలు చొప్పున ఇవ్వాలని, జిల్లాను హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని ,సురక్షిత తాగునీరు అందించాలని సమావేశం ద్వారా డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.శ్రీనివాస, ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి సి హెచ్ వెంకటేష్,డి వైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ బి.హరీష్, పెన్షనర్ల సంఘం నాయకులు ఎన్.జగన్నాథం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సురేష్ నాయకులు టి వి రమణ,బి.సుధారాణి, ఏ .జగన్మోహన్, బి.రమణ, మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యు ఎస్ రవికుమార్,ఎస్ డబల్యూ ఎఫ్ నాయకులు వి.రాములు తదితరులు సమావేశం ద్వారా డిమాండ్ చేశారు.

గరివిడి పిహెచ్‌సి సందర్శించిన హెచ్ఆర్ఎఫ్ బృందం



విశాలాంధ్ర-గరివిడి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ (హెచ్ఆర్ఎఫ్) బృందం గురువారం సందర్శించింది. హెచ్ఆర్ ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షురాలు సిరువూరి లక్ష్మీ వర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు భోగాపురపు శ్రీదేవి, తదితర హెచ్ ఆర్ ఎఫ్ బృందం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ విభాగాల ద్వారా అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్ పరీక్షల విభాగం, ప్రసూతి సేవలు విభాగాన్ని, ఓపి విభాగాన్ని, సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షులు మానాపురం హరీష్ కుమార్, విజయనగరం జిల్లా అధ్యక్షుడు వైవి రామ్మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు బి పోలీస్, చీపురుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బూర సూర్యనారాయణ, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ అధ్యక్షులు లక్ష్మీ వర్మ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కోవిడ్ బాధితులకు ఇక్కడి వైద్యసిబ్బంది వైద్య సేవలు అందించి ఎందరో ప్రాణాలు కాపాడారని అభినందించారు.

పశుగణన సమగ్రంగా జరగాలి

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



విశాలాంధ్ర-లక్కవరపుకోట: ఎస్ కోట నియోజకవర్గం లో పశుగణన కార్యక్రమం సమగ్రంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. శుక్రవారం మల్లివీడు పశు వైద్యశాల వద్ద పశుగణన గోడపత్రికను ఆవిష్కరించిన సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం ఐదు సంవత్సరాలకి ఒకసారి నిర్వహిస్తామని ఈ కార్యక్రమం పశుసంవర్ధక శాఖ నిర్వహిస్తుందని ప్రజలందరూ ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మూగజీవాలు అయినా ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు, బాతులు, కోళ్లు వంటి యొక్క సమాచారం అందించే తద్వారా వచ్చే ఐదేళ్లలో పశుగణన రంగ పథకాల రూపకల్పనకు సహకరించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు భవిష్యత్తులో పశువుల సంక్షేమానికి ఈ యొక్క గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస ఏడి గంగాధర్, ఎస్.కోట ఏడి, లక్కవరపుకోట పశు వైద్యాధికారి కోరాడ గాయత్రి, భీమాలి పశు వద్యాధికారి ఎస్ సత్యనారాయణ, మల్లీవీడు పశువైద్యాధికారి, తదితర పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కైలాస భూమిని శుభ్రం చేయించిన సర్పంచ్

సుమారు రూ.50 వేల సొంత నిధులు ఖర్చు

విశాలాంధ్ర-గరివిడి : మండలంలో వెదుళ్ల వలస గ్రామంలో ఉన్న స్మశాన వాటిక (భూ కైలాసం) ను ఆ గ్రామ సర్పంచ్ గుడివాడ తమ్మి నాయుడు తమ సొంత ఆర్థిక నిధులతో సుమారు రూ.50 వేలు ఖర్చుపెట్టి జెసిబి వాహనంతో దాదాపు 5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్మశాన వాటికను శుభ్రం చేయించారు. స్మశాన వాటిక ఇంత విస్తీర్ణంలో ఉన్నప్పటికీ కూడా దహన సంస్కార సమయంలో కేవలం 5 సెంట్లు భూమి మాత్రమే వాడుకోవటానికి ఉపయోగకరంగా ఉంది. అధిక సంఖ్యలో జనాభా అక్కడికి చేరుకున్న సమయంలో గ్రామస్తులు కు నిల్చోవడానికి కూడా ఖాళీ ప్రదేశం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విస్తీర్ణం అంతా కొన్ని పదుల సంవత్సరాల నుంచి ముళ్ల పొదలతో నిండుకొని కాకులు దూరని కారడివిలా స్మశాన వాటికి తయారయింది. ముళ్ల పొద లతో నిండు పోయింది. స్మశానం లో శుభ్రంగా ఉన్న భూభాగమంతా ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఈ ఇబ్బందులను గ్రహించిన సర్పంచ్ మిగిలిన భాగాన్ని దాదాపుగా నాలుగు ఎకరాల విస్తీర్ణం లో ఉన్న ముళ్ల చెట్లను, ముళ్ల పొదులను తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టి శుభ్రం చేయించారు. ఈ శుభ్రం చేయించడం వలన అన్ని మతాల వారికి దహన సంస్కారాలు చేసేందుకు అనుకూలంగా ఉంటుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు మన్నెపూరి లక్ష్మణ రావు, భార్నాల సుగుణ, రెండు ప్రాథమిక పాఠశాలల చైర్మన్లు పడాల నారాయణరావు, మన్నెపురి శ్రీనివాసరావు, నడుపూరి సూర్య నారాయణ, మన్నెపురి తవుడు, కోన పాపినాయుడు, భార్నాల రాంబాబు, కిరాల మల్లు నాయుడు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ జీవి రమణ

విశాలాంధ్ర-బొబ్బిలి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ,జిల్లా ఉపాధి కార్యాలయం, సీ డా ప్ గవర్నమెంట్ ఐ.టి.ఐ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో, గవర్నమెంట్ ఐ.టి.ఐ కాలేజిలో నిర్వహించిన ఉద్యోగ మేళా కు నిరుద్యోగుల నుండి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ జి.వి రమణ మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళా కి 303 మంది అభ్యర్థులు హాజరు కాగా పలు కంపెనీలకు 96 మంది ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. జాబ్ మేళా లో జస్ట్ డయల్, యుంగ్ ఇండియా, టాటా అడ్వాన్స్, పేటిఎమ్ ప్రముఖ కంపనీలు పాల్గొని ఇంటర్వ్యూలో ఎంపిక కాబడ్డ అభ్యర్థులకు నెలకు జీతం రూ.13 వేల నుండి 25 వేలు వేతనం ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ముఖ్య అతిథులుగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి. ప్రశాంత్ కూమార్, ప్లేస్ మెంట్ కోఆర్డినేటర్, సి.డాప్, టి.భాస్కర్ ప్లేస్మెంట్ అధికారి యశ్వంత్ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఇతర కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటించిన నగరపాలక సంస్థ కమిషనర్

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : నగరంలోని వివిధ ప్రాంతాలలో విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి పంపిణీ విధానం, పారిశుధ్య పనులు, ఆక్రమిత దుకాణాల తొలగింపు వంటి చర్యలను చేపట్టారు. శుక్రవారం ఉదయం ఆయన అంబేద్కర్ కాలనీ, అలకానంద కాలనీ, పోలయ్యపేట, బొగ్గుల దిబ్బ, ఆర్అండ్‌బి తదితర ప్రాంతాలలో పర్యటిం చారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న రెండు వాటర్ ట్యాంక్ ల వద్దకు చేరుకుని ఆయా ట్యాంకుల ద్వారా జరుగుతున్న నీటి పంపిణీని పరిశీలించారు. అలాగే క్లోరిన్ పరీక్షలను దగ్గరుండి చేయించారు.2 పి.పి.యం నిర్ధారణ కావడంతో తాగునీటికి ఇబ్బందులు లేవని తెలియజేశారు. అలాగే పైపులైను లీకేజీని గుర్తించి తక్షణమే సరి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. పార్కుల ప్రాంతాలలో పారిశుధ్య విధానం ఏ విధంగా ఉందో గమనించారు. అనధికార నిర్మాణం పట్ల ఉదాసీనంగా వ్యవహరించిన ప్రణాళిక కార్యదర్శి పై మెమో జారీ చేశారు. అనుమతి లేని నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని ఆదేశించారు. పోలయ్యపేటలో గతుకులను గమనించి వెంటనే రహదారి వేయాలని ఆదేశించారు. అలాగే బొగ్గుల దిబ్బ ప్రాంతంలో మరమ్మతులకు గురైన రహదారి ఇరువైపులా చెట్లు నాటి, సిసి రహదారి ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద అనధికార నర్సరీని గుర్తించి తక్షణమే తొలగించి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. అనధికార నిర్మాణాలను సహించబోమని స్పష్టం చేశారు. తాగునీటి పంపిణీ పట్ల అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.

జగ్గయ్యపేట పాఠశాల సందర్శించిన ఎంఈఓ



విశాలాంధ్ర-వేపాడ: మండలం లోని జగ్గయ్యపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ను మండల విద్యాశాఖాధికారి-2 పి.బాల భాస్కరరావు శుక్రవారం సందర్శించారు. ముందుగా పాఠశాల ప్రార్థనా నిర్వహణ, పాఠశాల పరిసరాలు తరగతి గదులు, టాయిలెట్స్, వంటగది తదితర వాటిని పరిశీలించిన అంతరం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ చదివించడం, రాయించడం, అంకెలు సంఖ్యలు, చతుర్విధ ప్రక్రియలు చేయించడం, వర్క్‌బుక్స్‌లను పరిశీలించారు. అనంతరం ప్రధానమంత్రి పోషణ, డొక్కా మాణిక్యం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే పాఠశాలలో గల అన్ని రికార్డ్స్, రిజిస్టర్, టీచర్ డైరీ, లెస్సన్ ప్లాన్స్ తదితరవాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

బి ఎస్ ఆర్ ప్రాపర్టీ యాజమాన్యంపై తహశీల్దార్ ఎం శ్రీను ఆగ్రహం

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం ఫ్లైఓవర్ బ్రిడ్జి దరి లో మిలటరీ కాలనీ వద్ద చెరువు స్థలంలో ఆక్రమణ చేసి కబ్జాక పాల్పడిన బురిడీ శంకర్రావు పై తాసిల్దార్ ఆగ్రహ వ్యక్తం చేశారు. చెరువుల వేసిన మట్టిని తక్షణమే తొలగించాలని లేనియెడల ఏపీ వాల్టా చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని నోటీసులు జారీ చేయాలని రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్ ను ఆదేశించారు. తహశీల్దార్ ఎం శ్రీను వెంట హెడ్ కానిస్టేబుల్ రాములు, మల్లంపేట విఆర్ఓ సురేష్, వీఆర్వో శేఖర్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కేటాయించిన భూముల తనిఖీ

నవంబరు 3వ వారం నుంచీ ధాన్యం సేకరణ
త్వరలో భూముల రీసర్వే ప్రారంభం
జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్

విశాలాంధ్ర-విజయనగరం : వివిధ ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలకు ప్రభుత్వం కేటాయించిన భూములను తనిఖీ చేసి నివేదిక పంపించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ఆదేశించారు. ఎలినేషన్ కమిటీ సమావేశం కలెక్టరేట్ లో శుక్రవారం నిర్వహించారు. గత 12 సంవత్సరాల్లో ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ప్రయివేటు సంస్థలు, సంఘాలు, అసోసియేషన్లకు కేటాయించిన భూములపై సమీక్షించారు. ఏ అవసరానికి ఆయా భూములకు ప్రభుత్వం కేటాయించిందో, దానికి మాత్రమే ఆ భూములను వినియోగించాల్సి ఉంటుందని జెసి స్పష్టం చేశారు. కేటాయించిన భూమిని 3 సంవత్సరాల్లో వినియోగంలోకి తేకపోతే, ఆ భూములను ప్రభుత్వం వెనక్కు తీసుకొనే అవకాశం ఉందన్నారు. మండలాల వారీగా ఆయా భూముల వివరాలపై ఆరా తీశారు. ఆ మండల తాసిల్దార్, సంబంధిత శాఖ అధికారులు సంయుక్తంగా భూములను తనిఖీ చేసి, సమగ్ర నివేదికను అందజేయాలని జెసి ఆదేశించారు.

త్వరలో భూముల రీసర్వే ప్రారంభం

జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియను త్వరలో పునః ప్రారంభించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని జెసి తెలిపారు. మొత్తం 980 గ్రామాల్లో ఇప్పటికే సగం గ్రామాల్లో రీసర్వే పూర్తి అయ్యిందని, ఇంకా 448 గ్రామాల్లో రీసర్వే మొదలు పెట్టాల్సి ఉందని చెప్పారు. గతంలో జరిగిన రీసర్వేలో ఏమైనా పొరపాట్లు జరిగిఉంటే వాటిని సరిదిద్దాలని సూచించారు. గ్రామసభల్లో వచ్చిన ధరఖాస్తుల ఆధారంగా 15 రోజుల్లో తప్పులను సరిదిద్దాలని జెసి తెలిపారు. మొదటివిడత చేపట్టిన సర్వేలో సుమారు 6,83,000 సర్వే రాళ్లను పాతడం జరిగిందని, వాటిపై ఉన్న రాజకీయ నాయకుల పేర్లను తొలగించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని చెప్పారు. ఈ మేరకు మండలాల వారీగా బృందాలను నియమించి పేర్లను తొలగించే ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు.

నవంబరు 3వ వారం నుంచి ధాన్యం సేకరణ

నవంబరు మూడో వారం నుంచీ జిల్లాలో ధాన్యం సేకరణకు సిద్ధం కావాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఈ ఏడాది సుమారు 3,20,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా భౌగోళిక పరిస్థితులు, పంట దిగుబడిని బట్టి 258 క్లష్టర్లుగా విభజించామని, ఒక్కో క్లష్టర్‌లో రెండు లేదా మూడు రైతు సేవా కేంద్రాలు ఉంటాయని తెలిపారు. జిల్లాలోని 501 రైతు సేవా కేంద్రాలు, పిఏసిఎస్‌లు, రైతుమిత్ర సంఘాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతుందని తెలిపారు. సుమారు 26 లక్షల గోనె సంచులు అవసరమని, ఒక్కో మిల్లుకు దాని సామర్థ్యం బట్టి 30వేల గోనె సంచులను సిద్దం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ధాన్యం తరలింపునకు సుమారు 3,000 వాహనాలను సిద్దం చేస్తున్నామని చెప్పారు. జిపిఎస్ సదుపాయం కలిగిఉండి, సివిల్ సప్లయిస్ వద్ద నమోదు చేసుకున్న వాహనాల ద్వారా మాత్రమే ధాన్యం తరలింపు జరుగుతుందని స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు వివిధ స్థాయిల్లో అధికారులను, సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. నవంబరు 10వ తేదీ నాటికి జిల్లా, డివిజన్, మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను పూర్తి చేయాలని జెసి ఆదేశించారు. ఈ సమావేశంలో విజయనగరం ఆర్‌డిఓ డి.కీర్తి, చీపురుపల్లి ఆర్‌డిఓ బత్తుల వెంకట సత్యవాణి, బొబ్బిలి ఆర్‌డిఓ విఎస్ఎస్ రామ్మోహన్, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ వైవి రమణ, సర్వేశాఖ ఎడి కె.రమణమూర్తి, సివిల్ సప్లైస్ డిఎం మీనాకుమారి, పర్యాటకాధికారి పిఎన్‌వి లక్ష్మీనారాయణ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కర్రావు, ఎపిఐఐసి మేనేజర్ రామకృష్ణ, పలువురు తాసిల్దార్లు పాల్గొన్నారు..

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు
ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖలో వివిధ హెదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్ డేనిర్వహించి, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానాకి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని తెలిపారు.

వాలీబాల్ లో రాష్టస్థాయికి ఎంపికకాబడ్డ కిల్లానకు అభినందనలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాగాం నుంచి వాలీబాల్ విభాగము నుండి జిల్లా స్థాయి లో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థులు కిల్లాన అక్షయ కుమార్, గర్భాపు దినేష్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తాండవ శ్రీనివాసరావు శిక్షణలో విజయం సాధించారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు , గ్రామ పెద్దలు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఇంకా జాతీయ స్థాయికి కూడా ఎంపిక కావలనని అందరూ కోరుకుంటున్నారు.

పినవేమలి లో రీ సర్వే గ్రామసభ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : విజయనగరం మండలం పినవేమలి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్వేయర్ అధ్యక్షతన రీ సర్వే గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో గ్రామ ప్రజలు ఉత్పరివర్తనలు-110 ,విస్తృత వైవిధ్య కేసులు-7, ఉమ్మడి ఐపీఎం సబ్ డివిజన్-14 సహసంబంధ దిద్దుబాటు-1 తో మొత్తం 132 వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు వి.వి. ఎస్. అప్పలనాయుడు, గ్రామ సర్వేయర్లు వెంకట్, పవన్, వి ఆర్ఓ. బంగారమ్మ, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, పాల్గొన్నారు.

డీఈవో ప్రేమ్ కుమార్ కు సన్మానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి గా బదిలీపై వెళ్తున్న ఎస్.ప్రేమ్ కుమార్ ను డిఈవో కార్యాలయ అధికారులు, సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నూతన డీఈవో యు.మాణిక్యం నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రూ.1.20కోట్లతో రామయ్యపాలెం-లొట్లపల్లికి బిటి రోడ్ మంజూరు

విశాలాంధ్ర-జామి: మండలంలోని రామయ్యపాలెం నుంచి లొట్లపల్లికి వెళ్ళు రహదారికి ఎట్టకేలకు బిటి రోడ్ మంజూరయింది. రూ.1.20 లక్షలతో నిధులతో నిర్మించే ఈ రహదారి పనులు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. పనులను కొత్తవలస డివిజన్ డిప్యూటీ ఇంజినీర్ సత్యనారాయణమూర్తి పర్యవేక్షించారు. ఈమేరకు శుక్రవారం జరుగుతున్న పనులను మాజీ జెడ్‌పిటిసి బండారు పెదబాబు, జామి టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి, పార్ల మెంటరీ పార్టీ మహిళా కార్యదర్శి మాకిరెడ్డి శ్రీలక్ష్మిలు పరిశీలించారు. ఈసందర్భంగా డిఇ మాట్లాడుతూ మొత్తం 4కి.మీటర్లు పొడవునా రహదారి నిర్మించనున్నామన్నారు. ఈ రహదారి అధ్వాన్నంగా మారడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని నేతలు కోరారు.

ఓపెన్ హౌస్ కార్యక్రమం లో విద్యార్థులకు ఆయుధాలుపై అవగాహన
పట్టణ సీఐ సతీష్ కుమార్



విశాలాంధ్ర-బొబ్బిలి : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో. సంఘ విద్రోహ శక్తులు ఎదుర్కోవడానికి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆయుధాలు పైన అవగాహన కలిగి ఉండాలని అందుకోసమేనే ఈనెల 26 అనగా బొబ్బిలి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ సతీష్ కుమార్ విలేకరులు తెలిపారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న పనితీరు, నిర్వహణ, రికార్డ్స్, వెపన్స్, డాగ్ స్క్వాడ్ వాటిని రేపు బొబ్బిలిలో చదువుతున్న వివిధ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖలో వినియోగించే వివిధ ఆయుధాలు, అత్యాధునిక పరికరాలు, సాంకేతిక పట్ల అవగాహన కల్పించి,మధ్యాహ్నం బొబ్బిలి లో ఉన్న వివిధ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు "రోల్ ఆఫ్ యూత్ ఇన్ ప్రివెన్షన్ ఆఫ్ సైబర్ క్రైమ్" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నాము.. అలాగే ఈనెల 28.న సోమవారం బొబ్బిలి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రక్తదాన శిబిరము నిర్వహిస్తున్నాము. యువత యువకులంతా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు.అలాగే రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు వాళ్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .

పశుగణన చేసే ఏన్యూమరేటర్లకు పూర్తి సమాచారం ఇవ్వండి
కలెక్టర్ డా. బీఆర్ అంబేద్కర్ సూచన

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లావ్యాప్తంగా అఖిలభారత 21వ పశుగణన శుక్రవారం నుంచి ప్రారంభమైనట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమం జిల్లాలో కూడా చేపడుతున్నట్టు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పశుగణన చేపట్టే నిమిత్తం ఇళ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని కోరారు. పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి వైవి రమణ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 28 వరకు ఈ పశుగణన జరుగుతుందన్నారు. ఈ గణన చేపట్టేందుకు జిల్లావ్యాప్తంగా 235 మంది ఎన్యుమరేటర్లు, 68 మంది పర్యవేక్షకులను నియమించామని తెలిపారు. రైతులు తమ ఇంటికి వద్దకు వచ్చే ఏన్యూమరేటర్లకు తమ పశువుల సమగ్ర సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు. ఆధునిక పద్ధతుల్లో ట్యాబ్లు స్మార్ట్ ఫోన్లు వినియోగించి సమాచారాన్ని నేరుగా డిజిటల్ పద్ధతుల్లో నమోదు చేస్తారని పేర్కొన్నారు. అవసరమైతే వారు పశువుల ఫోటోలు తీస్తారని వెల్లడించారు.

కొత్తూరు గ్రామంలో స్పెషల్ శానిటేషన్

విశాలాంధ్ర -శృంగవరపుకోట రూరల్ : విజయనగరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట మండలం కొత్తూరు గ్రామంలో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిగా వెలుగు అధికారి రమణ మాట్లాడుతూ పల్లె పల్లెలో పారిశుధ్యం మెరుగుపరచడానికి ఈ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఉపయోగకరంగా ఉంటుందని ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకులు మురుగు కాలువలు డంపింగ్ యార్డ్ అన్నింటిని కూడా పరిశుభ్రం చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి మరియు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.